RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 316 పేజీలు - 04 వెల - 05/- శనివారం 27 జూలై 2024

రాష్ట్రానికి ఆదాయం తగ్గి అప్పులు పెరిగాయి

- వైఎస్సార్సీపీ ప్రభుత్వ ఆర్థిక అవకతవకలపై శ్వేతపత్రం



జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది.!

-వైసీపీ ప్రభుత్వ ఆర్థిక అవకతవకలపై శ్వేత పత్రం విడుదల.

-గత ఐదేళ్లలో రూ.9.74 లక్షల కోట్ల రుణ భారం పెరిగిందంటూ ధ్వజమెత్తారు.

-ప్రభుత్వ ఆస్తుల్ని తాకట్టు పెట్టారని, స్థానిక సంస్థల నిధులనూ మళ్లించారని మండిపడ్డారు.

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 26:

2014-19 మధ్య పెట్టుబడులకు చిరునామాగా రాష్ట్రాన్ని నిలిపామని సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించామని, రూ.16 లక్షల కోట్లకు ఎంవోయూలు కుదుర్చుకున్నామని గుర్తు చేశారు. రూ.5 లక్షల కోట్లతో పరిశ్రమల ఏర్పాటుకు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక ఆదాయం తగ్గి అప్పులు పెరిగాయని చెప్పారు. రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేశారని తెలిపారు. తలసరి అప్పు రూ.1.44లక్షలుగా ఉందని చెప్పారు. వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై శాసనసభలో ఆయన శ్వేతపత్రం విడుదల చేశారు. తమపై ప్రజల పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయబోమని చంద్రబాబు స్పష్టం చేశారు.

మిగతా 2లో

గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నాశనం చేశారు.!

ఏపీ డిప్యూటీ సీఎం మంత్రి పవన్ కళ్యాణ్.

-గత ప్రభుత్వ అవకతవకలు తేలుస్తా.

-14,15 వ ఆర్థిక సంఘం నిధులు కింద 2019 నుంచి 2024 వరకూ గ్రామ పంచాయతీలకు విడుదల చేసిన నిధులు వివరాలను ఉపముఖ్యమంత్రిద పవన్ కల్యాణ్ తెలిపారు.

-గత ప్రభుత్వం ఎవరి అనుమతి తీసుకోకుండానే 15వ ఆర్థిక సంఘం ఇచ్చిన సొమ్ములో కొంత డిస్కంలకు పంపేసిందని తెలిపారు.

2లో

"రెడ్‌బుక్" ఇంకా తెరవలేదు..

తెరిస్తే ఏమవుతుందో మీకేతెలుసు.!

మంత్రి నారా లోకేశ్

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 26:

తప్పు చేసిన వారందరి పేర్లు రెడ్?బుక్?లో చేర్చి చట్ట ప్రకారం శిక్షిస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నానని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇంకా రెడ్?బుక్ తెరవక ముందే జగన్ దిల్లీకి వెళ్లి గగ్గోలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. పీవీ నరసింహారావుకు భారతరత్నపై స్పందించమని జగన్‌రెడ్డిని జాతీయ మీడియా కోరితే విజయసాయి పేరు చెప్పి వెళ్లిపోయారని మండిపడ్డారు. రెడ్?బుక్?కు మాత్రం జాతీయ మీడియా వెంటపడి బతిమాలి పిలిపించి మరీ ప్రచారం కల్పించారని అన్నారు.గత 5 ఏళ్ల కాలంలో జగన్ 2 ప్రెస్మీట్?లు పెడితే 11 సీట్లు వచ్చాక నెల రోజుల వ్యవధిలో 5 ప్రెస్మీట్?లు పెట్టారని విమర్శించారు. జగన్ చెప్పే అబద్ధాలేవో అసెంబ్లీకి వచ్చి చెప్తే వాస్తవాలను తాము వివరిస్తాం కదా అని నిలదీశారు. జగన్ అసెంబ్లీకి వస్తే గౌరవంగా చూసుకుని వాస్తవాలు అర్థమయ్యేలా వివరిస్తామన్నారు. వైఎస్సార్?సీపీ నేతల్లా కూటమి నేతలెవ్వరూ బూతులు తిట్టరు, జగన్ కుటుంబసభ్యుల్ని అగౌరవపరచరని తెలిపారు. అసెంబ్లీ చివరి రోజు కావటంతో నారా లోకేశ్?కు వినతులు వెల్లువెత్తాయి. పలువురు నామినేటెడ్ పదవుల ఆశావహులు ఆయనని కలిసి తమ తమ బయోడేటాలు అందచేశారు. పార్టీ కోసం కష్టపడిన వారి సేవల్ని గుర్తుపెట్టుకుని అందరికీ న్యాయం చేస్తానని లోకేశ్ హామీ ఇచ్చారు.

ప్రజలు మీ మాటలను నమ్మడానికి పదేళ్లు పడుతుంది జగన్ గారూ.!

-మంత్రి పయ్యావుల వ్యంగ్యం.



ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 26:

వైసీపీ ప్రభుత్వం రూ.14 లక్షల కోట్ల అప్పు చేసిందంటూ కూటమి నేతలు ఎన్నికల వేళ దుష్ప్రచారం చేశారని మాజీ సీఎం జగన్ ఇవాళ ప్రెస్ మీట్ పెట్టిన సంగతి తెలిసిందే. కానీ గవర్నర్ ప్రసంగంలో మాత్రం ఆ సంఖ్యను రూ.10 లక్షల కోట్లకు తగ్గించారని మండిపడ్డారు. ఇక, ప్రెస్ మీట్ లో జగన్ చెప్పాల్సింది చెప్పాక... ఓ మీడియా ప్రతినిధి రాష్ట్రంలో 36 హత్యలు జరిగాయంటున్నారు కదా.. వాటి వివరాలు చెబుతారా అని జగన్ ను ప్రశ్నించారు. అందుకు జగన్ భోజనానికి టైమైంది అంటూ వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో, జగన్ వ్యాఖ్యలకు ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్ కౌంటర్ ఇచ్చారు. జగన్ కు ఇప్పట్లో విపక్ష నేత హోదా వచ్చే అవకాశం లేదని, అందుకు కనీసం పదేళ్లయినా పడుతుందని ఎద్దేవా చేశారు. ప్రజలు మీకు కనీసం 11 సీట్లయినా ఇచ్చారు... ప్రజా తీర్పును గౌరవించి అసెంబ్లీకి రాకుండా సింగిల్ కెమెరాతో మీడియా సమావేశాలు పెడతారా? అందుకేనా మీకు ప్రజలు 11 సీట్లు ఇచ్చింది? అని పయ్యావుల వ్యంగ్యం ప్రదర్శించారు. అసెంబ్లీలో ప్రతిపక్ష పాత్ర చేపట్టలేనంటూ చేతులెత్తేసి వెళ్లిపోయిన జగన్... ప్రతిపక్ష హోదా కావాలని కోర్టుకు మాత్రం వెళతారని ఎద్దేవా చేశారు. జగన్ తీరు మార్చుకోకపోతే ఇప్పుడున్న ఎమ్మెల్యేలు కూడా వైసీపీకి మిగిలరని స్పష్టం చేశారు. "రాష్ట్ర విభజన తర్వాత ఏపీ ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది, తెలంగాణ ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది?

జగన్ సీఎం గా ఉండి ఉంటే..

వైసీపీకి కొత్త నినాదం ఇచ్చిన జగన్.!

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి జూలై 26:

ఏపీలో ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటానికి వైసీపీ శ్రేణులను జగన్ సిద్ధం చేశారు. కూటమి ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ గతంలో ఇచ్చిన పథకాలను గుర్తు చేస్తూ ప్రజల్లోకి వెళ్లేలా ప్లాన్ చేశారు.దీని కోసం జగన్ ఉండి ఉంటే అనే నినాదాన్ని తీసుకొచ్చారు.

శుక్రవారం మీడియాతో మాట్లాడిన జగన.. తమ హయాంలో చేసిన పథకాలను వివరించారు. హామీలను అమలు చేసే ఉద్దేశం లేకపోవడంతోనే శ్వేతపత్రం అని ఆర్థిక విధ్వంసం అంటూ కబుర్లు చెబుతున్నారని ఆరోపించారు జగన్. ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు అవుతుందని ఇప్పటి వరకు పథకాలకు సంబంధించిన అప్డేట్ ఇవ్వడం లేదన్నారు.

మదనపల్లి అగ్ని ప్రమాదంపై స్పందించిన జగన్ - ఏపీకి కొత్త అర్థం చెప్పిన మాజీ సీఎం

పథకాలు అమలు కావడం లేదనే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు వైసీపీ హయాంలో అమలు చేసిన పథకాలు గుర్తు చేస్తున్నారు. జగన్ ఉండి ఉంటే అనే నినాదాన్ని అందుకున్నారు. ఇప్పుడు అధికారంలో జగన్ ఉండి ఉంటే చాలా పథకాలు ప్రజలకు అందేవని బలంగా తీసుకెళ్లనున్నారు. ఇదే విషయం ప్రెస్మీట్లో జగన్ వివరించారు.

మిగతా 2లో

జగన్ హయాంలో గంజాయికి బానిసై 1745 మంది ఆత్మహత్య చేసుకున్నారు.!

-హోంమంత్రి అనిత.

-ఐదు సంవత్సరాల జగన్ పాలనలో రాష్ట్రం గంజాయిమయమైంది.

-గంజాయిలో దేశంలోనే తొలి స్థానంలో రాష్ట్రం నిలిచింది.

2లో

‘రాష్ట్రానికి ఆదాయం తగ్గి అప్పులు పెరిగాయి’

- వైఎస్సార్సీపీ ప్రభుత్వ ఆర్థిక అవకతవకలపై శ్వేతపత్రం

(మొదటి పేజీ తరువాయి)

ఇసుక అక్రమాల ద్వారా రాష్ట్రానికి రూ.7వేల కోట్లు, గనుల దోపిడీ ద్వారా రూ.9,750 కోట్ల నష్టం జరిగిందని చంద్రబాబు ఆరోపించారు. పోలవరం పూర్తయి ఉంటే రూ.45వేల కోట్ల ఆదాయం వచ్చేదని అన్నారు. గత ప్రభుత్వం కేంద్ర పథకాలను సరిగా వినియోగించలేదని, స్థానిక సంస్థలకు కేంద్రం కేటాయించిన నిధులను మళ్లించారని ఆరోపించారు. స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు చేశారని, 33 విభాగాల్లో ఉన్న రూ.4,700 కోట్లు మళ్లించారని అన్నారు. స్పెషల్ మార్జిన్ పేరుతో రూ.20,676 కోట్లు ఏపీ ఎస్‌బీసీఎల్‌కు మళ్లించారని తెలిపారు. ఏఆర్ఈటీ పెట్టి రూ.14,275 కోట్లు మళ్లించారని, 15 ఏళ్ల ఆదాయం మళ్లించేందుకు ఏఆర్ఈటీ పెట్టారని అన్నారు. విశాఖపట్నంలో రూ.1,942 కోట్ల విలువైన ఆస్తులు తాకట్టు పెట్టారని, దాదాపు రూ.40వేల కోట్ల విలువైన ఆస్తులను కబ్జా చేశారని ఆరోపించారు. స్థానిక సంస్థల నుంచి రూ.3,142 కోట్లు, డిస్కంల నుంచి రూ.2,66 కోట్లు, ప్రభుత్వ ఉద్యోగుల సేవింగ్స్ రూ.5,243 కోట్లు మళ్లించారని చంద్రబాబు వివరించారు. న్యూ ఎపిక్ సెంటర్ ద్వారా అమరావతి అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. గత అభివృద్ధి కొనసాగితే ఏఐకి రాజధాని నిలయంగా మారేదని, అమరావతికి 30వేల మంది రైతులు 34,400 ఎకరాలు ఇచ్చారని గుర్తు చేశారు. రాజధానిలో అభివృద్ధి కొనసాగి ఉంటే రూ.3లక్షల కోట్ల ఆస్తి, 7 లక్షల ఉద్యోగాలు వచ్చేవని అన్నారు. అమరావతికి పూర్వ వైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చారు.గతంలో పరిశ్రమల ద్వారా 7.72లక్షల ఉద్యోగాలు సృష్టించామని గుర్తు చేశారు. వేగంగా అభివృద్ధి చెందే రాష్ట్రాల్లో రెండో స్థానంలో నిలిచామని, తలసరి ఆదాయం 13.2 శాతానికి తీసుకురాగలిగామని, గత ఐదేళ్లలో వ్యవసాయంలో వృద్ధి రేటు 5.7 శాతం, సేవల రంగంలో 2 శాతం తగ్గిందని అన్నారు. వృద్ధి రేటు 13.5 నుంచి 10.5 శాతానికి పడిపోయిందని, దీంతో జీఎస్‌డీపీ కంట్రిబ్యూషన్ రూ.6.94 లక్షల కోట్లు తగ్గిందని, రాష్ట్రానికి వచ్చే ఆదాయం కూడా రూ.76,195 కోట్లు తగ్గిపోయిందని తెలిపారు.పోలవరం పూర్తి చేస్తే ప్రతి ఎకరాకు సాగు నీరందుతుదని, రూ.1667 కోట్లు ఖర్చు చేసి పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేశామని సీఎం అన్నారు పట్టిసీమ పూర్తి చేయడం వల్ల రూ.44 వేల కోట్ల ఆదాయం వచ్చింది. నాకు పేరొస్తుందని వైఎస్సార్సీపీ పాలనలో పట్టిసీమను కూడా సరిగా నిర్వహించలేదని ఆరోపించారు. విజయవాడ, రాజమహేంద్రవరం, తిరుపతి, కడప విమానాశ్రయాలు అభివృద్ధి చేశామని, రాష్ట్రంలో 8 లక్షల మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చామని, విశాఖ-చెన్నై, చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్లను అభివృద్ధి చేశామని గుర్తు చేశారు.ఎన్ని ఇబ్బందులున్నా గతంలో సంక్షేమానికి బడ్జెట్‌లో 34 శాతం ఖర్చు చేశామని అన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం రూ.11,762 కోట్లు కేటాయించామని, టీడీపీ అధికారంలో కొనసాగి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తయ్యేదని అన్నారు. పోలవరంపై కేంద్రం నిపుణుల కమిటీ వేసిందని గుర్తు చేశారు. ప్రాజెక్టుకు ఇబ్బందులు లేకుండా ఉండాలంటే కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని వారు సూచించారు. ఇప్పుడు రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రం వాల్ కట్టాల్సిన పరిస్థితి అని అన్నారు.ప్రజల జీవన ప్రమాణాలను ఏవిధంగా పెంచాలనేది ఆలోచిద్దామని సభ్యులను ఉద్దేశించి చంద్రబాబు అన్నారు. ప్రపంచంలోని ఉత్తమ విధానాలను అవలంబిద్దామని, వినూత్నమైన విధానాలతో రాష్ట్రాన్ని బాగుచేద్దామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్‌లోని అన్ని హామీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అటు కేంద్ర ప్రభుత్వ సాయం ఇటు మనం కూడా కష్టపడి ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ముందుకెళ్లాలని సూచించారు. గత పాలకులు రాష్ట్రానికి ఎంత అన్యాయం చేశారో ప్రజలకు తెలియాలని తెలిపారు. అందుకే శ్వేతపత్రాలు విడుదల చేశామని అన్నారు. ఏపీని మళ్లీ రీబిల్డ్ చేయాలని అన్నారు. ప్రజలు పెట్టిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా మనమంతా అనునిత్యం పని చేయాలని కోరారు.

గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నాశనం చేశారు.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 26:

14, 15 ఆర్థిక సంఘం నిధులు కింద 2019-2024 వరకూ గ్రామ పంచాయతీలకు విడుదల చేసిన నిధులు తెలియజేస్తారా అనే ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమాధానం ఇచ్చారు. రెండు ఆర్థిక సంఘాలకు కలిపి 8 వేల 283 కోట్ల 92 లక్షలు విడుదలకాగా, ఏపీ ప్రభుత్వం మాత్రం 7 వేల 587 కోట్ల 64 లక్షలు విడుదల చేసిందని తెలిపారు. ఇంకా రాష్ట్ర ప్రభుత్వం నుంచి 696 కోట్ల 28 లక్షలు పంచాయతీలకు ఇవ్వాల్సి ఉందని అన్నారు.నిధులు నిలిపివేత కారణంగా గ్రామ పంచాయతీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం సరిగాలేదని, వారికి సకాలంలో జీతాలు ఇవ్వకపోవడంతో 21 వేల మంది పనులకు రావాడం లేదని, దీంతో ప్రజల ఆరోగ్యానికి ఇబ్బందులు వచ్చాయని అన్నారు. తమ పనిని కొనసాగిస్తున్న పారిశుధ్య కార్మికులకు బకాయిలు 103 కోట్లు పెండింగ్?లో ఉన్నాయని అన్నారు. తాగునీరు, మోటారు మరమ్మతులు చేపట్టకపోవడం, నీరు సరిగా లేకపోవడం, గ్రామ పంచాయతీల అనుమతి లేకుండా నిధులు నేరుగా డిస్కంలకు చెల్లించడంతో ఇబ్బందులు వచ్చాయని పవన్ కల్యాణ్ అన్నారు.గ్రామ పంచాయతీలకు గ్రాంట్లు నిలుపుదల చేయకపోవడంతో గ్రామీణ ప్రజల జీవితం ప్రభావితం అయ్యిందని తెలిపారు. గ్రామ పంచాయతీలకు ఎన్నికల నిర్వహణ 2 సంవత్సరాలు ఆలస్యం అయ్యిందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కేంద్రం నుంచి నిధులు విడుదల కాకపోవడం వలన మరింత నష్ట పోయాయన్నారు. గత ప్రభుత్వం మిస్ మేనేజ్?మెంట్ కారణంగా ఎన్నో ఇబ్బందులు పంచాయతీల విషయంలో వచ్చాయని తెలిపారు. అధికారులు సభకు సమర్పించిన పత్రాలలో కొన్ని తేడాలు ఉన్నాయని ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు. పాపులేషన్ రేషియోలో వేరియేషన్ లేనప్పుడు గ్రాంట్ ఎందుకు తగ్గుతూ వచ్చిందో వివరణ ఇవ్వాలని కోరుతున్నామన్నారు. గ్రామ పంచాయతీలు అంటే లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ అని, తలసరి ఆదాయం, స్టాంపు డ్యూటీలు, సీనరేజ్ ఛార్జీలు ఎందుకు గత ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు.రాష్ట్రాలలో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ నిధులు అన్ని గ్రామ పంచాయతీలకు ఇచ్చి ఉంటే సర్పంచ్?లు ఎందుకు రోడ్లపై అడుక్కునే పరిస్థితి వచ్చిందని నిలదీశారు. గ్రామ పంచాయతీ నిధులు గ్రామాలకి ఎక్కడ విడుదల చేశారో చెప్పాలని కూన రవికుమార్ అన్నారు. పంచాయతీలకు చెందిన నిధులు ఎందుకు ఇవ్వలేదో డిప్యూటీ సీఎం చెప్పాలని ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, గొండు శంకర్ ప్రశ్నించారు. డబ్బులు ఎక్కడికి మళ్లించారో తేల్చాలని కోరారు. సర్పంచులకు గౌరవవేతనం 10 వేలు ఇస్తామని సీఎం చెప్పారని గుర్తు చేశారు.గత ప్రభుత్వం చేసిన అవకతవకలు ఈ ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చాయని ఉపముఖ్యమంత్రి తెలిపారు. గ్రామ పంచాయతీలకు బ్లీచింగ్ పౌడర్ కొనడానికి కూడా డబ్బులు లేవని అన్నారు. దీనిపైన 4, 5 గంటలు చర్చ జరగాలని అన్నారు. ప్రత్యేకంగా వైట్ పేపర్ విడుదల చేయాలని భావిస్తున్నామన్నారు. 14వ ఆర్థిక సంఘం ఇచ్చిన సొమ్ములో, కొంత ఆర్థిక శాఖ డిస్కంలకు పంపేసిందన్నారు. దీనికి ఎవరి అనుమతి తీసుకోలేదని పవన్ కళ్యాణ్ తెలిపారు. దీనిపై పూర్తిస్థాయి సమాధానం రానున్న సమావేశాల్లో ఇస్తానన్నారు. గత ప్రభుత్వం అనేక తప్పులు చేసిందని, గాంధీ ఫొటో పెట్టి గ్రామ స్వరాజ్యాన్ని కాపాడలేదని మండిపడ్డారు.

జగన్ హయాంలో గంజాయికి బానిసై 1745 మంది ఆత్మహత్య చేసుకున్నారు.!

-హోంమంత్రి అనిత.

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 26:

గత ఐదు సంవత్సరాల వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం గంజాయిమయమైందని హోం మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. అన్నపూర్ణగా దేశంలో పేరొందిన ఏపీ, వైఎస్సార్సీపీ హయాంలో గంజాయి, డ్రగ్స్ కేంద్రంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి సరఫరాలో దేశంలోనే తొలి స్థానంలో రాష్ట్రం నిలిచిందని, గంజాయి వినియోగంలోనూ రికార్డు నెలకొల్పిందని శాసనమండలిలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి సమాధానంగా చెప్పారు.

రాష్ట్రంలో గంజాయి సహా మాదక ద్రవ్యాలను నిర్మూలనకు కృషి చేస్తున్నామని వంగలపూడి అనిత తెలిపారు. గంజాయి నిర్మూలన కోసం త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. గంజాయిని సాగు నివారణ చర్యలు తీసుకోవడం సహా సహా గంజాయి, డ్రగ్స్ ని పంపిణీ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యాంటీ నార్కోటిక్స్ టాక్స్ ఫోర్స్ విభాగాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

వైఎస్సార్సీపీ హయాంలో గంజాయిని సైతం క్రీ లీఫ్ పేరిట ఆన్ లైన్?లో డోర్ డెలివరీ చేశారని మంత్రి అనిత ఆక్షేపించారు. వేల ఎకరాల్లో గంజాయి సాగు జరిగిందని తెలిపారు. ఎస్?ఈబీ ఏర్పాటు పేరిట ఎక్సైజ్ శాఖను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. వ్యసనాలకు బానిసై 1745 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. గంజాయి, డ్రగ్స్?ను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఎక్సైజ్ విభాగాన్ని బలోపేతం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ నాయకులు సహా సానుభూతి పరులపై ఎక్కడా ఉద్దేశ పూర్వకంగా దాడులు జరగడం లేదని హోం మంత్రి వంగల పూడి అనిత తెలిపారు. యాదృచ్ఛికంగా జరిగిన చిన్నపాటి ఘటనలను పెద్దవి చేసి చూపుతూ వైఎస్ జగన్ రాష్ట్ర ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. రాష్ట్రంలో 36 మందిని రాజకీయ హత్యలు చేశారని ఢిల్లీ వేదికగా వైఎస్ జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల గవర్నర్?ను కలిసినపుడు 31 మంది ని హత్యకు గురయ్యారని చెప్పిన జగన్, ఢిల్లీ వెళ్లగానే సంఖ్య పెంచి దుష్ప్రచారం చేస్తున్నారని శాసన మండలిలో సభ్యుల ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.రాష్ట్రంలో ఎక్కడా రాజకీయ హత్యలు జరగలేదని స్పష్టం చేసిన హోం మంత్రి జగన్ చెబుతోన్న వివరాలపై బహిరంగ చర్చకు తాను సిద్ధమన్నారు. క్షేత్ర స్థాయిలో వెళ్లి విచారణ జరిపేందుకు తాను సిద్ధమని జగన్ కూడా రావాలని సవాల్ చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా అన్ని రకాల పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఐదేళ్లలో పోలీసు వ్యవస్థను జగన్ నిర్వీర్యం చేశారని, పోలీసు వ్యవస్థను బలోపేతం దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ప్రజలు మీ మాటలను నమ్మడానికి పదేళ్లు పడుతుంది జగన్ గారూ.!

(మొదటి పేజీ తరువాయి)

మీరు సభలోకి వస్తే ఇవన్నీ వివరిస్తాం కదా. మీ హయాంలో మీరు చేసినవి చాలా విషయాలు అర్థం కాకుండా చెబుతున్నారు కదా... ఆ విషయాలన్నీ మేం కూడా తెలుసుకునేవాళ్లం కదా. తెలియని విషయాలు నేర్చుకోవడానికి మేం సిగ్గుపడం. ఇకనుంచైనా మీరు (జగన్) శాసనసభకు వచ్చే ప్రయత్నం చేయండి.

ఇంకా ఏమన్నారు మీరు..? మేం బడ్జెట్ పెట్టలేకపోతున్నామా...! బడ్జెట్ పెట్టలేని పరిస్థితి కల్పించింది మీరే కదా! సీఎఫ్ఎంఎస్ లో ఒక్క క్లిక్ కొడితే ఏ శాఖకు ఎన్ని అప్పులు ఉన్నాయో వచ్చేస్తాయి. ముఖ్యమంత్రి డాష్ బోర్డులో అన్నీ కనిపిస్తాయి! విపక్షంలో ఉన్నప్పుడు మీరు కూడా అన్నీ చూసుకున్నారు కదా. మరి మీరు సీఎఫ్ఎంఎస్ లో సరిగ్గా అప్ లోడ్ చేయకపోవడం వల్లే కదా ఈ సమస్యలన్నీ.

జగన్ మోహన్ రెడ్డి గారూ... సింగిల్ కెమెరా ప్రెస్ మీట్లు ఏంటండీ! మీకోసం సువిశాలమైన శాసనసభ హాలు ఎదురుచూస్తోంది. మీరేమో అక్కడికి రారు... ఢిల్లీ పోతారు.

ఢిల్లీ వెళ్లి ఓ గల్లీలో ఫుట్ పాత్ మీద కూర్చుని మీ ఆవేదన అంతా వెళ్లగక్కారు. ఇండియా కూటమి నాయకులతో రాత్రి పూట చర్చించడానికి వెళ్లాను అని నేరుగా చెప్పండి. ఆ మాత్రం దానికి ఈ ముసుగులు ఎందుకు? హత్యలు జరిగితే ఇక్కడున్న డీజీపీకి వివరాలు ఇవ్వకుండా, నేరుగా ఢిల్లీకి వెళ్లడం ఏంటి?

ఢిల్లీలో పార్లమెంటు సమావేశాలు జరుగుతుంటే జాతీయ నాయకులు వస్తారు... ఇక్కడ ఏపీలో ఎలాగూ కేసులు మొదలవుతున్నాయి కాబట్టి, ఢిల్లీలో నాయకులను కలిసి తనను కాపాడేందుకు ఇండియా కూటమి ఏమైనా వస్తుందేమోనని వారితో మాట్లాడినట్టున్నారు. ధైర్యంగా వెళ్లొచ్చు కదా... ముసుగులు ఎందుకు? హత్యకు గురైన వారి జాబితా ఢిల్లీలో అయినా విడుదల చేశారా అంటే అదీ లేదు. శాంతిభద్రతలు లేవు అని మీరు చెబుతున్నారు... ఇందాక లోపలికి వస్తుంటే ఎవరో... “శాంతి’ కూడా అదే చెబుతోంది సార్... ‘శాంతి’కే భద్రతలేదట...” అని చెబుతున్నారు. జగనన్న ఉంటే రైతు భరోసా వచ్చేది, అదొచ్చేది, ఇదొచ్చేది అని జనం అనుకుంటున్నారని మీరు చెబుతున్నారు. ఇంకా భ్రమల్లోనే ఉన్నారా జగన్ మోహన్ రెడ్డి గారూ? ఇకనైన వాస్తవంలోకి రండి” అంటూ పయ్యావుల హితవు పలికారు.

జగన్ సీఎం గా ఉండి ఉంటే..

వైసీపీకి కొత్త నినాదం ఇచ్చిన జగన్.!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో వైఎస్ జగన్ అధికారంలో ఉండి ఉంటే అమ్మఒడి వచ్చేదని ప్రజలు అనుకుంటున్నారని జగన్ అభిప్రాయపడ్డారు. తల్లికి వందనం పేరుతో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ప్రతి ఇంటికి వెళ్లిన టీడీపీ నేతలు ఎంత మంది పిల్లలు ఉంటే అందరికి డబ్బులు వస్తయని లెక్కలు వేసి మరీ చెప్పారని అన్నారు. తాము అధికారంలో ఉండి ఉంటే జూన్లో విద్యార్థుల తల్లలు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేవి అన్నారు.

హామీలు అమలు చేయాల్సి వస్తుందనే బడ్జెట్ పెట్టడం లేదు

- చంద్రబాబుపై జగన్ సంచలన ఆరోపణలు

ఇప్పుడు డేటా అంటూ తప్పించుకుంటున్నారని ఆరోపించారు. డేటా ఏముందని ప్రతి ఊరిలో సచివాలయం ఉందని వారి వద్ద మొత్తం డేటా ఉంటుందని అడిగిన క్షణాల్లో వారు ఇచ్చేస్తారని చెప్పారు. ఇవ్వాలనుకుంటే ఒక్కరోజులో ప్రక్రియ పూర్తి చేయవచ్చని సూచించారు. తల్లికి వందనం కోసం 43 లక్షల మంది తల్లులు, 82లక్షల మంది పిల్లలు ఎదురుచూస్తున్నారని లెక్కలు చెప్పారు.

సీఎంగా జగన్ ఉండి ఉంటే...

సీఎంగా జగన్ ఉండి ఉంటే... విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వచ్చేదని తల్లిదండ్రులు, విద్యార్థుల్లో ఉందన్నారు జగన్. ఇప్పటి వరకు విద్యాదీవెన, వసతి దీవెన ఇవ్వలేదని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకపోగా కాలేజీలు ఇష్టం వచ్చినట్టు ఫీజులు పెంచుకునేందుకు అవకాశం ఇవ్వడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. జగన్ సీఎంగా ఉండి ఉంటే విద్యాదీవెన కింద ఫీజు, ఒక విడత లాడ్జింగ్, బోర్డింగ్ ఖర్చులకు డబ్బులు వచ్చేవని అన్నారు. వైసీపీ అధికారంలో ఉండి ఉంటే... మహిళలకు సున్నా వడ్డీ రుణాలు వచ్చేవన్నారు జగన్. రైతులకు రైతుభరోసా వచ్చేదని అన్నారు. రైతులకు 20వేలు ఇస్తామన్న చంద్రబాబు మోసం చేశారని ఆరోపించారు. రైతు బీమా కూడా వచ్చేదని చెప్పుకొచ్చారు. అసలు ఇప్పటి వరకు రైతుల బీమా ప్రీమియం కట్టలేదని ఆరోపించారు. తాము అధికారంలో ఉండి ఉంటే కచ్చితంగా అది కూడా జరిగేదన్నారు. ఇలా అన్నింటినీ గుర్తు చేస్తూ ప్రజల్లోకి వెళ్లాలని వైసీపీ భావిస్తోంది. పథకాలపై ప్రజల్లో చర్చ మొదలయ్యేలా చేస్తున్నారు. సూపర్ సిక్స్పై ప్రజలు ప్రశ్నించేలా చేస్తున్నారు.

డివైఎఫ్ఐ రాష్టస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

DYF
రాష్ట్రస్థాయి శిక్షణాతరగతులకు విచ్చేయుచున్న
ప్రతినిధులకు అతిథులకు
స్వాగతం - సుస్వాగతం
నంద్యాల

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 26: ఈనెల 27,28,29,30 తేదీలలో డివైఎఫ్ఐ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు నేషనల్ పీజీ కాలేజీలో జరగనున్నాయి.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న కోరారు.విలేకర్ల సమావేశంలో రామన్న మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో నేషనల్ పీజీ కళాశాల నందు ఈనెల 27,28, 29,30 తేదీలలో డివైఎఫ్ఐ రాష్ట్రస్థాయి క్లాసులు జరుగుతున్నవి ఈ క్లాసులకు రాష్ట్రంలో ఉన్న 26 జిల్లాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారు. ప్రముఖ విద్యావేత్తలు ఈ క్లాసులు బోధించడం జరుగుతుంది. అదేవిధంగా 30వ తేదీ రాష్ట్ర ప్లీనం నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్లీనం సమావేశంలో రాష్ట్రంలో ఉన్న సమస్యలపై మరియు 26 జిల్లాలలో ఉన్న సమస్యలపై ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు యువతకిచ్చిన హామీలపై మరియు నంద్యాల జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయాలనీ, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మరియు అనేక అంశాల పైన చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.ఇదే సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వై.రాము మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థ పై ప్రభుత్వం స్పందించాలని కోరారు.వాలంటీర్ల కు ఇచ్చిన హామీ నీ అమలు చేయాలన్నారు. ఈ ప్రెస్ మీట్ లో పట్టణ కార్యదర్శి శివ,మదుశేఖర్,సాయి సంజయ్ పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

పచ్చి రొట్ట పైరు పంటను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 26:
నంద్యాల మండలం బిల్లాలపురం గ్రామ శివారు ప్రాంతాలలోని పచ్చిరొట్ట పైరు పంటను జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ సబ్సిడీపై జీలుగు విత్తనాలను రైతులకు పంపిణీ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఎకరాకు 12 కిలోల జీలుగు విత్తనాల అవసరమవుతాయని 30 రోజుల్లోగా పంట ఏపుగా పెరిగి పూర్తి దశకు చేరుకుంటుందని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ జాయింట్ కలెక్టర్ కు నివేదించారు. అనంతరం సీడ్ విలేజ్ వరి విత్తన నర్సరీని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. రైతు సేవా కేంద్రాన్ని కూడా తనిఖీ చేసి సబ్సిడీపై విత్తనాలు ఎలా ఇస్తున్నారు, ఒక్కొక్క రైతుకు ఎంతమేర ఇస్తున్నారని అని గ్రామ వ్యవసాయ సహాయకులను జేసీ ప్రశ్నించారు. రైతు సేవా కేంద్రంలో ప్రదర్శించిన పొలంబడి సీడ్ విలేజ్ ప్రోగ్రాం కింద చేపట్టిన అంశాలను పరిశీలించారు. బిల్లాలాపురంలో 114 మంది సీసీఆర్సీ కార్డులకు అర్హత పొందారని డీఈవో జాయింట్ కలెక్టర్ కు తెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులను పంపిణీ చేశారు.

డివైఎఫ్ఐ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 26: ఈనెల 27,28,29,30 తేదీలలో డివైఎఫ్ఐ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు నేషనల్ పీజీ కాలేజీలో జరగనున్నాయి. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న కోరారు. విలేకర్ల సమావేశంలో రామన్న మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో నేషనల్ పీజీ కళాశాల నందు ఈనెల 27,28, 29,30 తేదీలలో డివైఎఫ్ఐ రాష్ట్రస్థాయి క్లాసులు జరుగుతున్నవి ఈ క్లాసులకు రాష్ట్రంలో ఉన్న 26 జిల్లాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారు. ప్రముఖ విద్యావేత్తలు ఈ క్లాసులు బోధించడం జరుగుతుంది. అదేవిధంగా 30వ తేదీ రాష్ట్ర ప్లీనం నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్లీనం సమావేశంలో రాష్ట్రంలో ఉన్న సమస్యలపై మరియు 26 జిల్లాలలో ఉన్న సమస్యలపై ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు యువతకిచ్చిన హామీలపై మరియు నంద్యాల జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయాలనీ, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మరియు అనేక అంశాల పైన చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఇదే సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వై.రాము మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థ పై ప్రభుత్వం స్పందించాలని కోరారు. వాలంటీర్ల కు ఇచ్చిన హామీ నీ అమలు చేయాలన్నారు. ఈ ప్రెస్ మీట్ లో పట్టణ కార్యదర్శీ శివ,మదుశేఖర్,సాయి సంజయ్ పాల్గొన్నారు.

భారీ వర్షాలకు, వరదలకు దెబ్బతిన్న ప్రతి రైతును ఆదుకుంటాం.!

-ఇళ్లు నీట మునిగిన ప్రతి కుటుంబానికి రూ.3 వేల తక్షణ సాయం.
-1.06 లక్షల ఎకరాల్లో వరి పంట నీటి మునిగింది.
-నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటాం.
-శాసన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన.



ఆంధ్ర ప్రగతి అమరావతి, జూలై 26:
వరదలకు దెబ్బతిన్న ప్రతి రైతునూ తమ ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. శాసనసభలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరదలకు నష్టపోయిన ప్రజలను, రైతులను తమ ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. వరదబాధిత ప్రాంతాలకు వెళ్లి అక్కడ బాధితులను పరామర్శించి, నష్టం అంచనాలను పరిశీలించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, హోం శాఖ మంత్రి వంగలపూడి అనితలను ఆదేశించారు. ఆయా జిల్లాల మంత్రులు కూడా తమ ప్రాంతాల్లో జరిగిన నష్టం వివరాలను సేకరించి అందజేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వర్షాలు, వరదలపై శాసన సభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ..

ఈ వరదల్లో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ, ఏలూరు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా మెట్ట ప్రాంతమైనప్పటికీ అక్కడ కూడా వరదల వల్ల కొంత నష్టం ఏర్పడింది. ప్రాథమిక అంచనాల మేరకు ఈ వరదల్లో 4,317 ఎకరాల్లో ఆకుమడులు పూర్తిగా దెబ్బతిన్నాయి. 1.06 లక్షల ఎకరాల్లో వరినాట్లు వేశారు. అదంతా కూడా వరద నీటి ముంపునకు గురైంది. 3,160 ఎకరాల్లో మొక్కజొన్న, 960 ఎకరాల్లో పత్తి పంటలకు నష్టం వాటిల్లింది. ఈ నష్టం అంచనాలన్నీ కేవలం ప్రాథమిక అంచనాలే. క్షేత్రస్థాయికి వెళ్లినప్పుడు ఈ నష్టం ఇంకా పెరిగే సూచనలున్నాయి. తూర్పు గోదవారి జిల్లాలో 273 ఎకరాల్లో పంటలు ఇప్పుడు కూడా నీళ్లలోనే మునిగిపోయి ఉన్నాయి. ప్రకృతి విపత్తు వచ్చినప్పుడు ప్రజలను పూర్తిగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంటుంది. గతంలో హుదుద్, తిత్లీ తుపాన్లు వచ్చినప్పుడు కూడా ప్రజలకు సాయం చేశాం. ఇప్పుడు ఈ ఐదారు జిల్లాల్లో వచ్చిన విపత్తుల వల్ల నష్ట పోయిన వారందరికీ కూడా సాయం అందిస్తాం. వరద బాధితులందరికీ హామీ ఇస్తున్నా, ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్తున్నా. వరదల్లో ముంపుకు గురైన ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, కేజీ పప్పు, లీటరు పామాయిల్, కేజీ బంగాళ దుంపలు , కేజీ ఉల్లిపాయలు ఇస్తున్నాం. అవి ఒకవైపు ఇస్తూనే, గతంలో ఎన్నడూ ఇవ్వని విధంగా ఎక్కడైతే ఇళ్లలోకి వరద నీరు పూర్తిగా వచ్చి చేరిందో, ఎవరైతే పునరావాస కేంద్రాల్లో ఉంటున్నారో వాళ్లందరికీ ఒక్కో కుటుంబానికి రూ.3వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తాం. నేనే స్వయంగా వెళ్లి వరద బాధితులను పరామర్శించాలని అనుకున్నా. కానీ నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొనడానికి ఢిల్లీకి వెళ్లాల్సి ఉండటంతో కుదరడం లేదు. బాధితులను పరామర్శించడానికి తక్షణం వరదబాధిత ప్రాంతాలకు వెళ్లాలని మంత్రులు అనిత, అచ్చెన్నాయిడలను ఆదేశిస్తున్నానని చంద్రబాబు అన్నారు. వారి వెంట ఆయా జిల్లా మంత్రులు కూడా పర్యటనల్లో పాల్గొనాలి. బాధితులను పరామర్శించాలి, అక్కడ జరిగిన నష్టం అంచనాలు మంత్రులకు అందజేయాలి. ఏఏ పంటలు ఎంతమేర నీట మునిగాయి, ఇన్‌పుట్ సబ్సిడీ ఎంత వరకు ఇవ్వొచ్చు, మళ్లీ రైతులు కోలుకోవాలంటే ఏం చేయాలి, ఏమివ్వాలనేది నాకు ఒకసారి వివరిస్తే ఆ ప్రకారం వాళ్లను ఆదుకునే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. ఇక్కడ వచ్చిన వరదలకంటే, ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల వల్ల ఎక్కువ నీళ్లు రావడంతో గోదావరి జిల్లాల్లో ఎక్కువ ప్రాంతం ముంపునకు గురైంది. బాధితులను ఆదుకునే విషయంలో ఇప్పుడుండే నిబంధనావళి కంటే కూడా ఎక్కువ సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నాం. ఇలాంటి సమయంలోనే ప్రభుత్వం సమర్థత ఏంటో, ప్రభుత్వం ఉదారత ఏంటనేది తెలుస్తుంది అని ముఖ్యమంత్రి వ్యాఖ్యనించారు.

బిందు తుంపర్ల సేద్య లక్ష్యాన్ని సాధించండి

- పండ్ల తోటల పెంపకంపై రైతులను ప్రోత్సహించండి. - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

ఆంధ్ర ప్రగతి నంద్యాల/బేతంచెర్ల, జూలై 26: జిల్లాలో ఉద్యాన పంటలు, బిందు తుంపర్ల సేద్య వినియోగంపై రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం బేతంచెర్ల మండలంలోని బలపాలపల్లి, బుగ్గాని పల్లి, బిలసర్గం తదితర ప్రాంతాలను కలెక్టర్ సందర్శించి సమ్మర్జీ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉద్యాన పంటల అభివృద్ధిలో భాగంగా పండ్ల తోటల పెంపకాన్ని, ప్రభుత్వం నిర్దేశించిన 5 వేల హెక్టార్లలో బిందు తుంపర్ల సేద్య లక్ష్యాన్ని సాధించే క్రమంలో రైతులను ప్రోత్సహించాలని ఏపీఎంఐపి పిడిని ఆదేశించారు. తొలుత బలపాలిపల్లి గ్రామంలో గత సంవత్సరం మామిడి తోటకు డ్రిప్ సౌకర్యం కల్పించిన రైతు పొలాన్ని కలెక్టర్ సందర్శించి ఎంత సబ్సిడీ వచ్చిందని, ఏ పంట వేశావు, ఎన్ని ఎకరాల పొలం ఉందని మహిళా రైతు కృష్ణవేణమ్మను అడిగి తెలుసుకున్నారు. 4.6 ఎకరాలలో మామిడి పంట వేశానని, 2.3 లక్షల డ్రిప్ పరికరానికి సబ్సిడిపోయి 27,000 చెల్లించానని, బిందుసేద్య వినియోగం వల్ల పంట సాగుకు బాగా వచ్చిందని రైతు కృష్ణవేణమ్మ కలెక్టర్ కు నివేదించారు. మామిడి తోటలో ఖాళీ ప్రదేశమున్న చోట మామిడి మొక్కలను నాటి సంరక్షించుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేపట్టిన మామిడి ప్లాంటేషన్ ను కలెక్టర్ ప్రారంభించారు. మామిడి మొక్కలు ఎక్కడినుండి దిగుమతి చేసుకుంటున్నారు, ఉపాధి కూలీలు ఎన్ని గంటలు పని చేస్తున్నారు, రోజుకు ఎంత కూలి ఇస్తున్నారు, ప్రతిరోజు 300 రూపాయలకు తక్కువ కాకుండా కూలి గిట్టుబాటు అయ్యేలా పనులు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లను, ఎంపీడీఓను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం బిలసర్గం లోని పురాతన గుహలను సందర్శించి అక్కడి ఆహ్లాదకర వాతావరణంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. 26 ఎకరాలలో ఉన్న గుహలకు నెలకు ఎంతమంది పర్యాటకులు వస్తున్నారు, ఎంత ఆదాయం వస్తుందని పర్యాటకశాఖ అధికారిని ప్రశ్నించారు. నెలకు 3000 మంది పర్యాటకులు గుహలను సందర్శిస్తారని... దాదాపు 1.50 లక్షల రూపాయలు ఆదాయం వస్తోందని కలెక్టర్ కు నివేదించారు. బిలసర్గం గుహలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసి నివేదికలు ఇవ్వాలన్నారు. అలాగే నిర్మించిన రెస్టారెంట్ ను తక్షణమే ప్రారంభించి నాణ్యమైన తినుబండారాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని టూరిజం అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పర్యటించే విఐపి లను ఇక్కడికి తీసుకోవచ్చి తిలకించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

అనంతరం బుగ్గానిపల్లి తండాలో డ్రాగన్ ఫ్రూట్ వేసిన రైతు పొలాన్ని కలెక్టర్ పరిశీలించారు. రెండున్నర ఎకరానికి గాను అర ఎకరం మాత్రమే డ్రాగన్ ఫ్రూట్ పంట వేశానని రైతు కలెక్టర్ నివేదించారు. ఎన్ని రోజులలో పంట వస్తుంది, మార్కెటింగ్ సదుపాయం ఎలా చేస్తున్నారని సంబంధిత వివరాలు అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. బుగ్గానిపల్లి తండాలో ఉన్న విద్యుత్ సమస్యను వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. ఏపీఎంఐపి పిడి సత్యనారాయణ, డ్వామా పిడీ రామచంద్రారెడ్డి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

రాష్ట్ర విద్య వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయండి

పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు భూషణం, భాస్కర్

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం
PDSU
జిల్లా కమిటి.
PDSU
OPPO Reno10 5G
Ramkrishna PDSU
26 July 2024 at 3:35 pm

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 26: నవంబర్ 3,4,5 తేదీలలో అనంతపురం నగరంలో జరుగు పీ డీ ఎస్ యూ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక తరగతులు మరియు జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు ఈ భూషణం కె. భాస్కర్ పిలుపునిచ్చారు.

నంద్యాల పట్టణంలో న్యూ డెమోక్రసీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు పవన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షుడు ఈ.భూషణం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేకంగా విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం కోసం అనంతపురం నగరంలో రాష్ట్ర క్లాసులు మరియు జనరల్ కౌన్సిల్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రాష్ట్ర క్లాసులకు రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు హాజరైతున్నారని అన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తూ విద్యా వ్యవస్థని ప్రైవేటీకరణ, కాసాయికరణ చేయడానికి సిద్ధమైందని అన్నారు. దేశ విద్యా వ్యవస్థకు ఈ నూతన జాతీయ విద్యా విధానం పేను ప్రమాదమని అన్నారు. దేశంలో 24 లక్షల మంది విద్యార్థులు వైద్య విద్య కోసం నీట్ పరీక్ష రాశారని, కానీ ఎన్ టి ఏ అనే సంస్థ అవినీతికి పాల్పడి పరీక్ష పేపర్ను లీకేజ్ చేసిందని అన్నారు. మోడీ ప్రభుత్వం తక్షణమే నీట్ పరీక్ష నిర్వహించి రాష్ట్రాలకు అప్పగించాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం 3,4,5 తరగతుల విలీన ప్రక్రియ ద్వారా గత ప్రభుత్వం 18వేల ప్రాథమిక పాఠశాల మూసివేశారు. దానికి సంబంధించి 84,85 117 జీవోలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా అనంతపురం నగరంలో జరుగు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక తరగతులు మరియు జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, పీ డీ ఎస్ యూ ఉపాధ్యక్షుడు మర్రిస్వామి కోశాధికారి సాయి నాయకులు ప్రవీణ్,సుధీర్,మొదలైన వారు పాల్గొన్నారు.

27 వార్డు నందు పర్యటించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 26:
నంద్యాల టౌన్ 27 వార్డు ఇంచార్జ్ దూదేకుల దస్తగిరి , 27వ వార్డు కౌన్సిలర్ జైనాబి ఆధ్వర్యంలో జరిగిన వార్డు పర్యటనలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని వార్డు అంతా పర్యటించి ప్రజల్ని అడిగి సమస్యలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ దేవనగర్ లో పర్యటిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు 27 వార్డు నందు రోడ్లు , కాలువలు , సీట్ లైట్లు సరిగ్గా లేవని ప్రజలు తెలియజేయడంతో వెంటనే అధికారులకు సమస్యలను తెలియజేసి వాటిని పరిష్కరించాలని కోరారు . అంతేకాకుండా ఖాళీ స్థలాలలో మురికి నీరు నిలవ ఉండడంతో అక్కడ నివసించే ప్రజానీకానికి ఇబ్బందిగా మరియు వ్యాధులు సోకే అవకాశం ఉంది కాబట్టి ఎవరికైతే కాళీ స్థలాలు ఉన్నాయో వారు వెంటనే నీళ్లు నిలువ ఉండకుండా చూసుకోవాలని తెలియజేశారు. అనంతరం దేవ నగర్ నందు గల ప్రభుత్వ హాస్టల్ ని , ప్రభుత్వ స్కూల్ ని , చిన్న ఆస్పత్రిని సందర్శించి అక్కడ ఉన్నటువంటి సమస్యలను తెలుసుకోవడం జరిగింది వాటిని మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం సమస్యలు విని సానుకూలంగా స్పందించిన ఎన్ఎండి ఫిరోజ్ గారికి 27 వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 వార్డు బూత్ కన్వీనర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు మరియు మున్సిపల్ , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రం తెచ్చిన చీకటి జీవో రద్దుకై కృషి చేయండి.

-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు కి విజ్ఞప్తి చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి.

ఆంధ్ర ప్రగతి విజయవాడ జులై 26:
విజయవాడ సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు ని కలిసి రాయలసీమ సాగునీటి సమస్యలను వివరించిన బొజ్జా రాయలసీమకు సాగు నీటి హక్కులు ఉన్నప్పటికీ నిల్వ చేసుకునే రిజర్వాయర్లు, తగిన సామర్థ్యంతో ప్రధాన కాలువలు, పంట కాలువలు లేక రాయలసీమ నీటిని వినియోగించుకోలేక పోతున్నదని, వీటి సాధనకు రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ రాయలసీమ సమాజానికి అండగా వుండాలని సిపిఎం నాయకులను బొజ్జా కోరారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి హక్కులకు ఉరితాడులాగా కేంద్ర ప్రభుత్వ అక్టోబర్ 6, 2023 తెచ్చిన చీకటి చట్టం అమలు జరుగకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడానికి తమ వంతు కృషి చేయాలని శ్రీనివాస రావు ని బొజ్జా కోరారు. పై అంశాలపై తమ వంతు కృషి చేస్తామని శ్రీనివాస రావు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా “నీటి అవగాహనే రాయలసీమకు రక్ష” పుస్తకాన్ని కమ్యూనిస్టు పార్టీ నాయకులకు ఇచ్చారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

మైనార్టీ విద్యార్థులకు టెట్ లో ఉచిత శిక్షణ

-రాష్ట్రవ్యాప్తంగా 19 శిక్షణ కేంద్రాలు ఏర్పాటు.-జగన్ ప్రభుత్వంలో మైనార్టీ విద్యార్థులకు తీవ్ర అన్యాయం.

-వైసిపి ప్రభుత్వంలో అన్ని వర్గాలు అధోగతి. -రాష్ట్ర మైనారిటీ సంక్షేమ,న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 26: రాష్ట్రంలోని మైనారిటీ విద్యార్థులకు టెట్ పరీక్ష కోసం మైనార్టీ సంక్షేమ శాఖ, ఏపీ ప్రభుత్వ సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ ఎం డి ఫరూక్ శుక్రవారం అమరావతి నుంచి ఒక ప్రకటనలో వెల్లడించారు.రాష్ట్రంలోని ముస్లిం, క్రిస్టియన్(బీసీ-సీ), సిక్కులు, బుద్ధులు,జైనులు తదితర మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.ఏపీ- టెట్ 2024 కు ఈ అవకాశాన్ని కల్పిస్తూ ఉర్దూ, తెలుగు మీడియం లో శిక్షణ ఇవ్వనున్నామని పేర్కొన్నారు.ఈ శిక్షణ సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సి ఈ డి ఎం) మైనార్టీ సంక్షేమ శాఖ పర్యవేక్షణలో ఆగస్టు 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 25వ తేదీ వరకు ఉచిత శిక్షణ ఇవ్వడం కోసం రాష్ట్రవ్యాప్తంగా 19 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని జిల్లాల వారీగా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఉచిత శిక్షణ కోసం మైనారిటీ విద్యార్థులు రాష్ట్రంలో ఏర్పాటుచేసిన ఆయా కేంద్రాల ద్వారా శిక్షణ పొంది సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో మైనార్టీ విద్యార్థుల సంక్షేమాన్ని, విద్యా అవకాశాలలో జగన్ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించి మైనార్టీలకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రగతి జగన్ ప్రభుత్వం లో పూర్తిగా కుంటుపడిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వ ధోరణితో విసిగిన రాష్ట్ర ప్రజలు రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వానికి తిరుగులేని మెజార్టీతో పట్టం కట్టారని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలును కార్యాచరణ బద్ధంగా ముందుకు తీసుకెళుతుందని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్ ఎండి ఫరూక్ పేర్కొన్నారు.మైనారిటీ విద్యార్థులకు టెట్ లో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు జిల్లాల వారీగా 19 కేంద్రాల వివరాలు సిఈడిఎం ప్రధాన కార్యాలయం(విజయవాడ),ఆర్ సిఈడిఎం ఏఎం కాలేజ్ (గుంటూరు),ఉస్మానియా కాలేజ్ (కర్నూల్),ఆర్ సిఈడిఎం ఆంధ్ర యూనివర్సిటీ పీజీ సెంటర్ (విశాఖపట్నం), ఆర్కే బ్రిలియంట్ ఎడ్యుకేషనల్ సొసైటీ(గుంటూరు), జోయా కోచింగ్ సెంటర్(నంద్యాల),సీఈడీఎం స్టడీ సెంటర్ (కదిరి), గవర్నమెంట్ యుహెచ్ స్కూల్(రాయదుర్గం), కుట్టి ఎడ్యుకేషనల్ సొసైటీ(అనంతపురం), ఎంయుహెచ్ స్కూల్ (మదనపల్లె), శ్రీ వెంకటేశ్వర కోచింగ్ సెంటర్ (తిరుపతి), శ్రీ విద్యా కోచింగ్ సెంటర్ (తిరుపతి), డజలింగ్ టాలెంట్ అకాడమీ,మున్సిపల్ ఉర్దూ హై స్కూల్ (పొద్దుటూరు), ఆజాద్ కోచింగ్ సెంటర్ (రాయచోటి),గవర్నమెంట్ హై స్కూల్ (కంభం), భావపురి విద్యాసంస్థలు (బాపట్ల),నోబుల్ కాలేజ్ (మచిలీపట్నం), వెంకట సాయి అకాడమీ (కడప) లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో విద్యార్థులు పోటీ పరీక్షలకు ఎటువంటి ఉచిత శిక్షణకు నోచుకోలేదని,కూటమి ప్రభుత్వం ఇకనుండి ప్రతి పేద విద్యార్థికి,ప్రతి పోటీ పరీక్షకు ఉచిత శిక్షణ కల్పించి కార్పొరేట్ కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందే విధంగా చేసి,ధనిక విద్యార్థులతో ధీటుగా పోటీపడి విజయం సాధించే విధంగా మైనారిటీ విద్యార్థులలో ఆత్మస్థైర్యం పెంపొందిస్తామని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని టెట్ కు హాజరయ్యే మైనారిటీ విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రివర్యులు ఫరూక్ కోరారు.

బాచేపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జులై 26: ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లి గ్రామంలో శుక్రవారం కర్నూలు భరత్ కంటి ఆసుపత్రి వైద్య బృందం సహకారంతో నిర్వహించిన ఉచిత కంటీ వైద్య శిబిరానికి రోగుల నుండి విశేష స్పందన లభించింది. బాచేపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ హిమవర్ధన్, గ్రామీణ వైద్యులు డాక్టర్ తిరుపాల్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ కృష్ణ స్వామి దేవాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. భరత్ ఆసుపత్రి కర్నూలు నుంచి వచ్చిన స్పెషలిస్ట్ కంటి వైద్యులు ఈ శిబిరంలో పాల్గొని కంటి వైద్య రుగ్మతలకు సంబంధించి పరీక్షలకు నిర్వహించి ఉచిత మందులను అందజేశారు. ఈ శిబిరంలో పలువురు రోగులకు కంటి శుక్లాలు ఉన్నట్లు గుర్తించి ఉచితంగా వారికి ఆపరేషన్లను కూడా నిర్వహించేందుకు ముందుకు వచ్చారు. ఉచిత కంటి ఆపరేషన్లు అవసరమైన నలుగురు గ్రామస్తులను కర్నూలు భరత్ వైద్యశాలకు తీసుకువెళ్లి ఆపరేషన్లు ఉచితంగా ఆరోగ్యశ్రీ ద్వారా నిర్వహించి మందులు కంటి అద్దాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హిమవర్ధన్ మాట్లాడుతూ భరత్ కంటి ఆసుపత్రి యాజమాన్యానికి ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. మారుమూల గ్రామమైన బాచేపల్లిలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా శుక్లం ఆపరేషన్లను సైతం నిర్వహించేందుకు ముందుకు వచ్చిన డాక్టర్ల బృందానికి, ఆసుపత్రి యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నర్వేంద్రియానాం ..నయనం ప్రధానం... అన్న సూక్తి ఆధారంగా ప్రతి ఒక్కరూ కంటికి సంబంధించి జాగ్రత్తలు పాటించాలని ఏమైనా సమస్యలు ఉంటే స్పెషలిస్ట్ డాక్టర్లను సంప్రదించి తగు చికిత్స తీసుకోవాలని డాక్టర్ హిమవర్ధన్ సూచించారు. ఈ సందర్భంగా ఈ వైద్య శిబిరంలో మొత్తం 57 మంది రోగులకు ఉచిత పరీక్షలను నిర్వహించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ రజతోత్సవం

-కార్గిల్ యుద్ధ వీరులకు సత్కారం

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 26: శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ రజతోత్సవ సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ యుద్ధ వీరులను సత్కరించి, అమరులైన వీర సైనికులకు నివాళులర్పించారు.నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన, కార్యదర్శి శిరిగిరి రమేష్ నిర్వహణలో, సీనియర్ లయన్స్ సభ్యులు జి. రవి ప్రకాష్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న సైనికులు ఎస్ నియాజీ, టి. లక్ష్మయ్య లను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ.ఎమ్.ఎ. మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ 1999లో కార్గిల్ ప్రాంతాన్ని ఆక్రమించిన పాకిస్తాన్ సైనికుల్ని తరిమికొట్టి భారత ఆధీనంలోకి తెచ్చుకున్న ఈ రోజును కార్గిల్ విజయ దినోత్సవం గా నిర్వహించి, అమరులైన వీర సైనికులకు నివాళులర్పించి వారి త్యాగాలను మననం చేసుకుంటామని అన్నారు. వారి స్ఫూర్తిగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాల్సిన అవసరం ఉందని అన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్ మాట్లాడుతూ సరిహద్దులలో అహర్నిశలు దేశాన్ని కాపాడుతున్న వీర జవాన్ల త్యాగాలు గుర్తుంచుకుని ,దేశ సమగ్రతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధ వీరులు నియాజి, లక్ష్మయ్యలు మాట్లాడుతూ తాము కార్గిల్ యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొన్నామని అయితే ఎందరో వీరుల ప్రాణ త్యాగం వల్లే కార్గిల్ ని మన ఆధీనంలోకి తెచ్చుకోగలిగామని అన్నారు. నంద్యాల లయన్స్ క్లబ్ ప్రతి ఏటా కార్గిల్ విజయ దివస్ రోజున మాజీ సైనికులను ఆహ్వానించి సత్కరించడం ప్రశంసనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్ , శిరిగిరి రమేష్ కోశాధికారి మామిళ్ల నాగరాజు, కార్యక్రమం స్పాన్సరర్ రవి ప్రకాష్ జోనల్ చైర్మన్ పీవీ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు,సీనియర్ లయన్స్ సభ్యులు ఆంజనేయులు గుప్తా, డాక్టర్ సహదేవుడు,రమణయ్య, చంద్రమోహన్ ,దస్తగిరి, ఇమ్మడి రామకృష్ణుడు, కూర ప్రసాద్, పోసిన సుబ్బారావు,తోట శ్రీనివాస్, దొర్నిపాడు శేఖర్ పాల్గొన్నారు.

సంస్కృతిని పరిరక్షించే వ్యక్తులు ఈనాడు సమాజానికి అవసరం

-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.

ఆంధ్ర ప్రగతి దేవరకొండ జూలై 26:

తరతరాల నుండి వస్తున్న సంస్కృతిని పరిరక్షించి, ఈ దేశ పరంపరను కాపాడే వ్యక్తులు ఈనాటి సమాజానికి ఎంతైనా అవసరముందని, ధర్మ పోరాటానికి సిద్ధపడే మనస్తత్వాలు తయారుకావాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సభా కార్యక్రమంలో వారు ప్రవచించారు. మూడు రోజులపాటు శ్రీనివాస రామానుజ దాసు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే నిర్వహించిన భజన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఈడిగ సుంకన్న, అనుమల ప్రకాశ్ గుప్త, కురువ ముని స్వామి, జి.గిడ్డన్న, కె.వెంకట రాముడు, రవిచంద్రా రెడ్డి, బి.అనంతయ్య, బి.రంగప్ప, ఇ.వెంకటేశ్, జె.శివ, లింగప్ప, బి.నాగప్ప, వి.తిరుపాలు, కె.మల్లమ్మ, కె.భగవాన్ నారాయణ, ఎల్.జయరాముడు, జూటూరు రంగముని, బి.కౌలుట్లతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులందరికీ గ్రామ భక్త సమాజం అన్నసంతర్పణ చేశారు.

చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై స్కూలు, కాలేజీలలో అవగాహన కార్యక్రమం

-చిన్నతనం నుంచే సత్ప్రవర్తన కలిగి ఉండి

మీ తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.

-జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 26:

నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలోని వివిధ స్కూలు మరియు కళాశాలలో జిల్లా పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై అనగా చిన్న పిల్లలు మహిళలపై జరిగే నేరాల గురించి, ట్రాఫిక్ నియమాలు మరియు రోడ్డు భద్రత నిబంధనలు, హెల్మెట్ ప్రాముఖ్యత, బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్,డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు,రాగింగ్ మొదలగు వాటి గురించి స్కూల్లో కాలేజీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం పిల్లలందరూ బాగా చదువుకోవాలని చిన్నతనం నుంచే సత్ప్రవర్తనతో మెలగాలని , మీరు మీ తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకుని వచ్చే వారిగా ఉండాలని, మీ తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చి మీ యొక్క చదువులలో మరియు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నట్లు పోలీస్ అధికారులు పిల్లలకు తెలియజేశారు. ఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు ఉన్నాయెడల 100,112 నంబర్లకు తెలియజేయాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడమైనది.

సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించండి

-అపరాధ రుసుం భారిన పడకుండా చూసుకోండి.

-విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి

vivo T2x 5G
Jul 26, 2024, 08:45

ఆంధ్ర ప్రగతి మహానంది, జూలై 26:

విద్యుత్ వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి, సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి కోరారు. శుక్రవారం గాజులపల్లె సబ్స్టేషన్లో ఆయన మాట్లాడుతూ..మహానంది మండలంలోని విద్యుత్ వినియోగదారులందరూ, సకాలంలో తమ బిల్లులు చెల్లించి,అపరాధ రుసుం భారిన పడకుండా చూసుకోవాలని కోరారు. విద్యుత్ బిల్లులు కొట్టిన వెంటనే 15 రోజుల్లోగా చెల్లిస్తే, ఎటువంటి అపరాధ రుసుము కట్టాల్సిన అవసరం లేదన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ యాప్ లో లాగిన్ అయ్యి, సర్వీస్ నెంబర్ ఎంటర్ చేసి, గూగుల్ పే, ఫోన్ పే లేదా విద్యుత్ యాప్ ద్వారా బిల్లులను చెల్లించవచ్చున్నారు.గృహాలకు విద్యుత్ వినియోగించే వారు గడువులోపు, విద్యుత్ బిల్లులు చెల్లించి, విద్యుత్ అధికారులకు సహకరించాలన్నారు.